ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు

మధిర, ఏప్రిల్ 9: ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయన సతీమణి నందినితో కలిసి కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తెలుగు నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలు, ఉజ్వల భవిష్యత్, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మధిర క్యాంపు కార్యాలయంలో భట్టి దంపతుల పూజలు

ఘనంగా 'ఉగాది' పర్వదినం

రఘునాథపాలెం, ఏప్రిల్ 9 : 'శ్రీక్రోధి' నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని మంగళవారం ఖమ్మంఅర్బన్, రఘునాథపాలెం మండలాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ తెలుగు ఉగాది సంవత్సరం సంతోషంగా గడవాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆలయాల్లో తమ ఇష్టదైవాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీలు ఉగాది పండుగకు ప్రత్యేకమైన ఉగాది పచ్చడిని, తీర్థాన్ని ప్రసాదాలను తయారు చేసి భక్తులకు అందజేశాయి. పలు ఆలయాల్లో భక్తులకు ప్రత్యేక పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించాయి. పంచాంగ శ్రవణానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తమ పేరు, రాశి, జన్మనక్షత్రం ఆధారంగా నూతన సంవత్సరంలో భవిష్యత్తు ఫలాలను పురోహితులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం నగరం పాండురంగాపురంలో గల శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం ఉగాది పండుగను పురస్కరించుకొని శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ సీతారాములోరిని, శ్రీమహాలక్ష్మి అమ్మవారిని దర్శించి తన్మయత్వం పొందారు. ఆలయ పూజారి తౌటం వేణు భక్తులకు పంచాంగ శ్రవణం చేశారు. తమ పేర్లను చెప్పి ఈ నూతన సంవత్సరంలో ఆదాయ, వ్యయాలు, రాజ పూజ్యం, అవమానం ఎలా ఉన్నదో తెలుసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బోయిన కృష్ణ, ప్రధాన కార్యదర్శి బత్తిన్ని ఉపేందర్, ఉపాధ్యక్షుడు కుర్రా మాధవరావు, సహాయ కార్యదర్శి శీలం శ్రీను, సభ్యులు ముక్కపాటి శ్రీనివాసరావు, కే ఉపేంద్రాచారి, కే నాగేంద్రబాబు, బోయిన సురేష్, మోరం వీరన్న, జీ గోపి, వై నర్సింహారావు, జీ హతీరాం, మేదరమెట్ల శ్రీను, పంపుల శ్రీను పాల్గొన్నారు.

కూసుమంచిలో పంచాంగ శ్రవణం

కూసుమంచి, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సరం పర్వదినం ఉగాది సందర్భంగా కూసుమంచి రామాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. పూజారి దేవులపల్లి శేషగిరి శర్మ పంచాంగ శ్రవణం వినిపించారు. కార్యక్రమంలో తంబూరి దయాకర్‌రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, ఆలయ చైర్మన్ నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, ప్రముఖులు కేఎల్ నర్సింహారావు, గుండా దామోదర్‌రెడ్డి, మాదాసు ఉపేందర్ రావు, బారి వీరభద్రం, చెన్నా మోహన్, శివాలయం చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, హఫీజుద్దీన్, అర్వపల్లి జనార్దన్, వీరవెల్లి వెంకన్న, కొక్కిరేణి వీరస్వామి, గుండా శ్రీధర్‌రెడ్డి, చెన్నా నాగన్న, గుడ్ల కోటయ్య, కందుల వీరబాబు, ఆర్వపల్లి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకన్న పాల్గొన్నారు.

వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో..

మధిర, ఏప్రిల్ 9: పట్టణంలోని వాసవి పరమేశ్వరి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పూజారి శేషాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్‌రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల, ఏప్రిల్ 9: శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని వర్గాల వారు ఘనంగా నిర్వహించారు. పురోహితులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఉదయాన్నే షెడ్‌రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

కూసుమంచి రామమందిరంలో పంచాంగ శ్రవణం

వేంసూరులో..

వేంసూరు, ఏప్రిల్ 9: శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను మంగళవారం మండలంలో నిర్వహించారు. తెల్లవారుజామునే దేవాలయాలకు వెళ్లి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కారేపల్లిలో...

కారేపల్లి, ఏప్రిల్ 9: మండల వ్యాప్తంగా ప్రజలు ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో పూజారులు క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణం వినిపించారు.

వేంసూరు, ఏప్రిల్ 9: శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను మంగళవారం మండలంలో నిర్వహించారు. తెల్లవారుజామునే దేవాలయాలకు వెళ్లి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని ఆచార్యులు నల్లాని చక్రవర్తులు అన్నారు. మండలంలో మంగళవారం తెలుగు సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు.

ఎస్‌బీఐటీలో ఉగాది సంబురాలు..

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 9 : నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఉగాది తెలుగు వారి పండుగని, తెలుగు సంవత్సరం నేటి నుంచి ప్రారంభమవుతుందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేదపండితులు పంచాంగ శ్రవణం గావించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బొమ్మ రాజేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, కత్తి నెహ్రూ, కృష్ణమాచార్యులు ముఖ్యఅతిథులుగా హాజరుకాగా వారిని శాలువాలతో సన్మానించారు. ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మడూరి ప్రసాద్, సైదారావు, కన్నం ప్రసన్న, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం : పంచాంగ శ్రవణం చేస్తున్న పూజారి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

వైరాటౌన్, ఏప్రిల్ 9: వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సరస్వతి ఆలయంలో

సత్తుపల్లి, ఏప్రిల్ 9: పట్టణ శివారులోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీజ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో శ్రీక్రోధి నామ సంవత్సరం సందర్భంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. వేద పండితులు బూర్గుల రవిశాస్త్రి, బూర్గుల కరుణాకర్, కిషోర్‌శర్మ ఆధ్వర్యంలో నూతన సంవత్సర పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం క్రోది నామ సంవత్సర నూతన పంచాంగాన్ని బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఆవిష్కరించారు. కొడిమెల అప్పారావు, ఎంఎస్ఆర్.శర్మ, ఊటుకూరి వినోదరావు, పెద్దాడ మల్లికార్జునరావు, మాదిరాజు పుల్లారావు, ఎస్ఎల్.నర్సింహారావు పాల్గొన్నారు.

బోనకల్లులో..

బోనకల్లు, ఏప్రిల్ 9: మండల పరిధిలోని చొప్పకట్లపాలెంలోని సరోజిని అమ్మవారి దేవస్థానంలో కొలువుదీరిన గంగమ్మతల్లి, సుబ్రమణ్యస్వామి వార్ల 20వ ఉగాది వార్షికోత్సవ సంబురాలు నిర్వహించారు. ఆలయ పూజారులు దారెల్లి స్వరాజ్యారావు, రమణమ్మ, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

వైరా టౌన్ : ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

సత్తుపల్లి : నూతన పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

బోనకల్ : ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పంచాంగ శ్రవణంలో పాల్గొన్న చైర్మన్ ఆర్జేసీ కృష్ణ దంపతులు

మంచినీటి ట్యాంకర్ వితరణ

మంచినీటి ట్యాంకర్‌ను ప్రారంభించిన దయాకర్‌రెడ్డి

కూసుమంచి, ఏప్రిల్ 9: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ సోదరులు చెన్నా నాగన్న, వెంకన్న తల్లిదండ్రులు చెన్నా నారాయణ, భద్రమ్మ జ్ఞాపకార్థం గ్రామానికి వితరణగా ఇచ్చిన మంచినీటి ట్యాంకర్‌ను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తంబూరి దయాకర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ రవికుమార్, హఫీజుద్దీన్, గుండా దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ ఉపేందర్, బారి వీరభద్రం, రవీంద్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కొక్కిరేణి వీరస్వామి, అర్వపల్లి జనార్దన్, వీరవెల్లి వెంకన్న, చెన్ను రవి, తంగెళ్ల చంద్రయ్య, కొండా మహిపాల్ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 9: మండల కేంద్రంలోని పెద్దతండా పంచాయతీలో ముస్లింలకు బానోత్ కిశోర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. బానోత్ హరి నాథ్, బానోత్ ప్రసాద్, భూక్యా పూల్చంద్, బోడ శ్రీను, ధరావత్ రమేష్, బారత్ నరేందర్, బోడ రవి, సునీల్, క్రాంతికుమార్, పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం కృషి
నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు హరీశ్

మధిర, ఏప్రిల్ 9: ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు హరీశ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఖమ్మం అధ్యక్షుడిగా మధిర మండలం మడుపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ హరీష్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడా విజయ్‌కుమార్, ఎన్‌టీఎస్ఎఫ్ మేడా శ్రీను, అశ్విని, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం

ఖమ్మం, ఏప్రిల్ 9 : ఖమ్మం నగరంలోని వీడీఓస్ కాలనీలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎన్ఎస్‌యూఐ 54వ ఆవిర్భావదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శులు షేక్ ఆసిఫ్ అలీ, ఎండీ సోహెల్, ఇరుగు నవీన్, లిఖిత్‌హాన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మంత్రి తుమ్మల తనయుడు యుగేంధర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్ పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యుగేంధర్ మాట్లాడుతూ రాజకీయాలకు తొలిమెట్టు విద్యార్థి సంఘాలని, విద్యార్థి దశలో నాయకులుగా ఎదిగిన ఎంతోమంది మహానేతలు, ప్రజాపాలకులుగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, సైదులు, హృదయ్ కిరణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉగాది పర్వదినాన జీవిత సాఫల్యత లభించింది
సృజన పురస్కార గ్రహీతలు గంగులబాబు, గాదె సత్యం

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినాన సృజన సాహితీ సమాఖ్య ద్వారా తమకు లభించిన జీవిత సాఫల్య పురస్కారం ఎంతో సంతృప్తి ఇచ్చిందని పురస్కార గ్రహీతలు గంగులబాబు, గాదె సత్యం అన్నారు. మంగళవారం సృజన సాహితీ సమాఖ్య వారు వీరిని సత్కరించి శాలువా, జ్ఞాపికలు అందజేశారు. సృజన బాధ్యులు గట్టె వాసు, ఆడమ్స్, పసుపులేటి నాగేశ్వరరావు, మధుసూదనరాజు, గురుజ్యోతి, కళాభారతి, సత్యసాయి సేవా ట్రస్టు బాధ్యులు చిత్తలూరి ప్రసాద్, దారా కృష్ణారావు, కొడిమెల అప్పారావు, వెల్ది జగన్మోహనరావు, శివాజీ, మూర్తి, గర్నేని రాజ్యలక్ష్మి, తొంటిపు ప్రతాప్, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

తీర్థపుబిందెను తీసుకొస్తున్న అర్చకులు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 9: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అర్చకులుఉ వేదమంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాలు నడుమ తీర్థపుబిందెను సాంప్రదాయబద్ధంగా తీసుకురావడంతో ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. కొత్తూరు జగన్మోహన్‌రావు, ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, వకులా దంపతులు, ఎల్.మోహన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి

కారేపల్లి, ఏప్రిల్ 9: వడదెబ్బకు గురై వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని తొడిదలగూడెంలో మంగళవారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన నారపాక వెంకటేశ్వర్లు ఈ నెల 8న వ్యవసాయ పనులకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా కళ్లు తిరిగి కిందపడి మృతిచెందాడు. మృతుడి భార్య ఏడ్లేళ్ల కిందట మృతిచెందింది. ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, మాజీ సర్పంచ్ బానోత్‌కుమార్, గ్రామస్తులు నరపాక రాంబాబు, నాగేంద్ర, సురేశ్ నివాళి అర్పించారు.

వేతనాలు చెల్లించండి మహాప్రభో..

మిషన్ భగీరథ కార్మికుల ఆవేదన

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 9 : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉగాది పండుగ వేళ వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్అండ్‌టీ ఆధ్వర్యంలో జిల్లాలో 430 మంది కార్మికులు మిషన్ భగీరథలో పని చేస్తున్నారు. తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 62 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. కంపెనీ అధికారులు కార్మికులతో పనిచేయిస్తున్నప్పటికీ వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వేతనాలు మంజూరు చేయించాలని కార్మికులు కోరుతున్నారు.

కార్మికులకు ప్రతి నెలా వేతనాలు ఇవ్వాలి

మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో ఎల్అండ్‌టీ వారు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వం కంపెనీలకు నిధులు మంజూరు చేసినా కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదు. మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు రాలేదు. ప్రభుత్వం మిషన్ భగీరథ కార్మికులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి ప్రతి నెలా వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

–జక్కుల యాదగిరి, సీఐటీయూ రాష్ట్ర నాయకుడు

మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్లు పంపిణీ

బోనకల్లు, ఏప్రిల్ 9: మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వజ్రాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం శాంతి నిలయంలోని మానసిక వికలాంగ పిల్లలకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బూర్గుల పచారి, చిట్టోజి శ్రీనివాసరావు, పిన్నం నరేష్, సాతెల్లి రాంబ్రహ్మం, తట్టుకునూరి నరసింహాచారి, నందిగామ పర్వతాచారి, సాతెఎల్లి ఈశ్వరచారి, వజ్రాల సత్యనారాయణ, తాటికొండ కృష్ణమాచారి, గుగ్గిలం బ్రహ్మాచారి, వేములూరి శ్రీనివాసచారి, నంచర్ల రామాచారి, నాంచర్ల కృష్ణమాచారి, తాటికొండ రామాచారి, రావుట్ల రామాచారి, మేడేపల్లి శ్రీనివాసచారి, వీరభద్రాచారి పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు గోటి తలంబ్రాలు

వైరారూరల్, ఏప్రిల్ 9: వైరా మండలం గొల్లపూడి గ్రామం పులిగుట్టలో ఉన్న శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి ఆలయంలో భక్తులు శ్రీరామనవమిని పురస్కరించుకొని ఉగాది పర్వదినాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీరామనవమి వేడుకల్లో ఉపయోగించే తలంబ్రాలకు ఎంతో ప్రత్యేకత ఉన్నదని ఆలయ అర్చకుడు గట్టు రవికుమార్ ఆచార్యులు తెలిపారు.

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 9 : పీఆర్‌టీయూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నగరంలోని కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చావా శ్రీదేవి, మట్టా శ్రీనివాసరావు, కొమ్మినేని అనిల్‌కుమార్, కుద్దస్, భాస్కర్, ముత్తినేని సురేశ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

వైరాటౌన్, ఏప్రిల్ 9: మధు విద్యాలయం 1996–97 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. తమ తోటి మిత్రుడు చీదురాల ప్రభుదాస్ తల్లికి అనారోగ్యంతో ఇల్లు గడవడం కష్టంగా ఉండడంతో స్నేహితుల సహకారంతో మంగళవారం రూ.40 వేలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జాలాది రామకృష్ణ, నంబూరి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

వైభవంగా నూతన బిషప్ అభిషేక మహోత్సవం

పదిహేను రాష్ట్రాల నుంచి హాజరైన మతాధిపతులు, బిషప్‌లు

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 9: ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్‌సీఎం పీఠం నూతన బిషప్‌గా సగిలి ప్రకాశ్ అభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం మండలంలోని కరుణగిరి కేథడ్రాల్ చర్చి ప్రాంగణంలో ప్రస్తుత బిషప్ ఉడుముల బాల నిర్వహణంలో అభిషేకం జరిగింది. పదిహేను రాష్ట్రాల నుంచి వచ్చిన మతాధిపతులు, బిషప్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. హైదరబాద్ అగ్ర పీఠాధిపతి కార్డినల్ పూలే ఆంథోని, కడప పీఠాదిపతి బిషప్ గాలి బాలి, భారత పోప్ ప్రతినిధి సెక్రటరీ కేవీఎన్ లాటిన్ బాషలో నూతన బిషప్ ప్రమాణ పత్రాన్ని అందజేశారు. చివరగా నూతన బిషప్ సగిలి ప్రకాశ్‌ను గజమాల, శాలువాతో కడప, వరంగల్, తిరుపతి, ఆయా రాష్ట్రాల నుంచి హాజరైన మతపెద్దలు సన్మానించారు. కార్యక్రమంలో మత గురువులు కరుణగిరి డైరెక్టర్ మాథ్యు వరప్రసాదరాజు, జోసెఫ్ రాజారావు, పాలిమెర జయరావు, విజయ్‌కుమార్, మల్లావరపు ప్రకాశ్, మైసాన్ పాల్, శౌరీ, సుధాకర్, సురేష్, ఆయా రాష్ట్రాల బిషప్‌లు పాల్గొన్నారు.

అభిషేక మహోత్సవానికి హాజరైన రాష్ట్రాల బిషప్‌లు, ప్రసంగిస్తున్న పోప్ భారత ప్రతినిధి కెవిన్

శ్రీ బాలాజీ హాస్పిటల్ ప్రారంభం

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 9 : ఖమ్మం వైరా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మంగళవారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ మాలతి లాంఛనంగా ప్రారంభించారు. ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ జీ శ్యామ్‌కుమార్ సారథ్యంలో అధునాతన వసతుల ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ శ్రీ బాలాజీ హాస్పిటల్ యాజమాన్యం మెరుగైన సేవలు అందించి ప్రజలకు చేరువకావాలని ఆకాంక్షించారు. ఇటీవల ఖమ్మం వైద్యరంగానికి హబ్‌గా మారిందన్నారు. హైదరాబాద్ తర్వాత అన్నిరకాల వైద్యసేవలు ఇక్కడే లభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. దవాఖానాలోని ఫార్మసీని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ల్యాబ్‌ను డాక్టర్ కే జగదీష్‌బాబు, ఐసీయూని డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్, క్యాజువాలిటీని డాక్టర్ హనుమాన్, కన్సల్టేషన్ గదిని మాజీ ఎంపీపీ లక్ష్మణ్‌నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, డాక్టర్ వీరపనేని ప్రదీప్, డాక్టర్ మోహన్, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, డాక్టర్ గోపగాని సురేందర్, డాక్టర్ భావ్‌సింగ్, స్థానిక కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల, మక్బూల్, రాంబాబు, కిషన్‌నాయక్, పిట్టల నాగేశ్వరరావు, బాలాజీ హాస్పిటల్ యంత్రాంగం డాక్టర్ శివారెడ్డి, సురేష్, స్వర్ణలత, వీరన్న, భావన, రమణ, లలిత, సంతోషి, వనిత, నాగరాజు, స్వరూప పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో మాలతి

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కారేపల్లి, ఏప్రిల్ 9: మండల పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌లో గ్రామానికి చెందిన యువకులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, పగడాల మంజుల, బానోత్ రామ్మూర్తి, విష్ణువర్ధన్‌రెడ్డి, అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, మల్లేల నాగేశ్వరరావు, మేదరి రోని, వాంకుడోత్ గోపాల్, పుచ్చకాయల శ్రీనివాసరావు, వడ్డె వెంకటయ్య, ఎస్‌కే.అహ్మద్‌పాషా, కృష్ణమూర్తి, నేహ్రూ, సురేష్, మోహన్, రాకేశ్ పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైద్యాధికారి నవ్యకాంత్

సత్తుపల్లి, ఏప్రిల్ 9: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు కల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం వైద్యాధికారి నవ్యకాంత్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

CHANGE OF NAME

★I, KOOCHIPUDI SRIKANTH alias KOOCHIPUDI SREEKANTH S/o. SATYANARAYANA R/o. H.No. 15-122 Subhash Nagar Lalithapuram State Bank Of India Line Sudimalla Yellandu Yellandu Bhadradri Kothagudem Telangana 507123 have changed my name to KOOCHIPUDI SRIKANTH.
NT-328120

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616